ప్రజల మాట ప్రగతి బాట

తుంగతుర్తి నియోజకవర్గం

# అభివృద్ధికి మద్దతుగా బీఆర్ఎస్‌లో చేరికలు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేంధర్‌రావు


గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న యుగేంధర్‌రావు

తుంగతుర్తి, నవంబర్ 16 : రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి మద్దతుగా ఉండేందుకు వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేంధర్‌రావు తెలిపారు. గురువారం మండలంలోని రావులపల్లి ఆవాసం చౌల్లతండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సుమారు వంద మంది ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరుగు సైదులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కిశోర్‌కు మద్దతు పలుకుతున్న మాదిగ సామాజిక వర్గం నాయకులు

# ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కే మాదిగల మద్దతు

- మాదిగ సామాజిక వర్గం నాయకులు

తుంగతుర్తి, నవంబర్ 16 : తుంగతుర్తి నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌కే మాదిగ సామాజిక వర్గం మద్దతు ఉంటుందని మాదిగ సామాజిక వర్గ నాయకులు ఆకారపు సైదులు, తడకమళ్ల రవికుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కిశోర్‌కుమార్ ఎమ్మెల్యే అయిన తర్వాతే మాదిగలకు రాజకీయంగా అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, జడ్పీటీసీ, ఎంపీపీ, సింగిల్ విండో చైర్మన్లుగా, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దళిత బంధు పథకం సైతం 90 శాతం మాదిగలకు కేటాయించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను హత్యలు చేసి రౌడీలుగా మార్చిన చరిత్రను ప్రజలు ఇంకా మరువలేదన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలు కారు గుర్తుపై ఓటేసి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పోలెపాక సోమయ్య, మల్లెపాక వెంకన్న, గుడిపాటి వీరయ్య, చింతకుంట్ల పరమేశ్, పుల్లూరి పరశురాములు, గడ్డం సోమేశ్, మిట్టగడుపుల విజయ్, చెడుపాక వెంకన్న, చింతకుంట్ల సురేశ్, బొజ్జ గిరి, బొంకూరి సైదులు, ఇరుగు సురేశ్, బొంకూరి మల్లేశ్, ప్రవీణ్, మధు, కొండగడుపుల వెంకటేశ్, తడకమళ్ల భిక్షం, మధు, శివకుమార్, భాను ప్రకాశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మీలో ఒకడిగా ఉంటున్నా.. ఆశీర్వదించండి

- ఐదేండ్లకు ఒకసారి వచ్చే నాయకులు మనకు వద్దు
- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- నూతనకల్ మండలంలో ఎన్నికల ప్రచారం


మాచనపల్లిలో ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నూతనకల్, నవంబర్ 16 : వచ్చే నెల 3వ తారీఖు తర్వాత ఏర్పడేది బీఆర్ఎస్ సర్కారేనని బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఐదేండ్లకోసారి మాత్రమే వచ్చే నాయకులు ఇక్కడి ప్రజలకు అవసరం లేదని, మీలో ఒకడిలా ఉంటున్న తనను ఆశీర్వాదించాలని ప్రజలను ఆయన కోరారు. గురువారం నూతనకల్ మండలంలోని మాచనపల్లి, పెదనెమిల, బిక్కుమళ్ల, కొత్తతండా, దిర్శనపల్లి గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు డప్పులు, బ్యాండ్ మేళాలు, బైక్ ర్యాలీలుగా అలాగే మహిళలు మంగళ హారతులతో ఎదురు వచ్చి బొట్టు పెట్టి తమ గ్రామాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే మళ్లీ అధికారంలోకి రాబోతున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రజలను కడుపులో పెట్టుకుని కాపాడుకునే కేసీఆర్ కావాలో.. అబద్ధపు హామీలతో సున్నం పెట్టే కాంగ్రెస్, బీజేపీ కావాలో ప్రజలే ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే 24 గంటల కరెంట్ ఇవ్వరని, రైతు బంధు బంద్ చేస్తారని విమర్శించారు. తుంగతుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు ఎకరానికి రూ.10 వేలు ఇస్తుండుగా ఎన్నికల అనంతరం దాన్ని రూ.16 వేలకు పెంచనున్నట్లు అలాగే కల్యాణలక్ష్మి పథకం కింద రూ.2 లక్షలు, రూ.400కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం కింద ప్రతి పేద మహిళకు రూ.3 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా కల్పించనున్నట్లు తెలిపారు. మూడోసారి కారు గుర్తుకు ఓటేసి తనకు ఎమ్మెల్యే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చూడి లింగారెడ్డి, సర్పంచులు కుందెన అమ్మక్కా భద్రాచలం, నాయకలు కప్పల రాంమ్మూర్తి, ఏర్పుల లింగయ్య, కుందెన సుధాకర్, అయోధ్య, మల్లయ్య, రాజేశ్ ఎడ్ల శ్రీను, యాస సోమిరెడ్డి, వనం శ్రీను పాల్గొన్నారు.


బిక్కుమళ్లలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ప్రచారానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

### నేడు నాగారం మండలంలో ఎమ్మెల్యే కిశోర్ ప్రచారం

నాగారం : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం నాగారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఫణిగిరి, మామిడిపల్లి, డి.కొత్తపల్లి, నాగారం బంగ్లా గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజా ప్రతి నిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# గాదరి కిశోర్ గెలుపుతో తుంగతుర్తి మరింత అభివృద్ధి

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తీపిరెడ్డి మేఘారెడ్డి

మోత్కూరు, నవంబర్ 16 : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపుతో తుంగతుర్తి నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందుతుందని కావున మరోసారి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తీపిరెడ్డి మేఘారెడ్డి ప్రజలను కోరారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రం, మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కిశోర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కే దక్కిందన్నారు. ఐదేండ్లకోసారి ఎన్నికలప్పుడు ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, రైతు బంధు జిల్లా కమిటీ సభ్యుడు జంగ శ్రీను, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, నాయకులు దబ్బెటి రమేశ్, జంగ నర్సయ్య పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

తిరుమలగిరి : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దూపటి రవీందర్ ప్రజలను కోరారు. మండలంలోని మామిడాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాకూబ్‌నాయక్, కో ఆప్షన్ మెంబర్ మౌలానా, యాకయ్య పాల్గొన్నారు.

### మామిడిపల్లిలో..

నాగారం : ఎమ్మెల్యే కిశోర్ గెలుపును కాక్షిస్తూ మండలంలోని మామిడిపల్లి గ్రామంలో సర్పంచ్ బిల్లా పుష్పమాలాసత్తిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ డైరెక్టర్ మంచినీళ్ల మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పేరాల నవీన్, కృష్ణ, లింగయ్య, అవిలయ్య, వెంకన్న, యాదమ్మ, ఎల్లమ్మ, యాదగిరి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### జానకిపురంలో ఇంటింటి ప్రచారం

అడ్డగూడూరు : మండలంలోని జానకిపురం గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, నాయకులు పాలబిందెల వెంకన్న, గోడిశాల సోమరాములు, సత్యనారాయణ, మొర్రి కొమురయ్య, బాబు పాల్గొన్నారు.


తిరుమలగిరి : మామిడాల గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నాగారం : మామిడిపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ పుష్పమాల


మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తీపిరెడ్డి మేఘారెడ్డి


మద్దిరాల : చందుపట్లలో ప్రచారం చేస్తున్న వైఎస్ ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి


అడ్డగూడూరు : జానకిపురంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు